# <u>పత్రికా ప్రకటన</u>

తేది:04-05-2018.

## <u>మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 29 మందికి జరిమానా</u>

## <u>వారిలో 5 మందికి జైలు శిక్ష</u>

విజయవాడ నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు రహదారి ప్రమాదాలను అరికట్టేందుకు విజయవాడ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో ముఖ్యమైన ప్రదేశాల్లో నిర్వహించిన "డ్రంక్ & డ్రైవ్" తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసి, విజయవాడ 2వ ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి పట్టుబడిన 29 మంది వ్యక్తులను ది.04.05.2018వ తేది విజయవాడ 3వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ వారి ముందు హాజరుపర్చగా మేజిస్ట్రేట్ శ్రీ పి.తిరుమలరావు గారు వారికి రూ.65,500/-ల జరిమానా విధించగా, వారిలోని 5 గురికి జరిమానాతో పాటుగా నలుగురికి రెండు రోజులు మరియు ఒక వ్యక్తికి మూడు రోజు జైలు శిక్ష విధించడం జరిగింది.

మద్యం సేవించి వాహనాలు నడుపడం వలన ప్రమాదాలు సంభవించి వారికి వారు హాని చేసుకోవడమే కాకుండా, ఇతర వాహన చోదకులకు మరియు ప్రజలకు హాని జరుగుతుంది. కావున మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని, దీనిని అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని 2వ ట్రాఫిక్ ఏ.సి.పి శ్రీ ఎమ్.రమేష్ గారు, ఇన్‌స్పెక్టర్స్ శ్రీ వి.సుబ్బరాజు గారు, మురళీరామ కృష్ణ గారు తెలియజేశారు.

--xx--